# 4

# మార్పుచెందుటలో పరిశుద్ధాత్మ

*“ఆత్మయే జీవింపచేయుచున్నది; శరీరము కేవలము నిష్ప్రయోజనము, నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమునైయున్నవి” (యోహాను 6:63).*

ఈ క్రింది పేర్కొనబడిన ఒక మార్గములో మార్పు చెందుటయందు పరిశుద్ధాత్మ పని చేస్తాడని క్రైస్తవ విశ్వాసాన్ని అవలంభించే అందరు దాదాపుగా నమ్ముతారు: (1) నశించినవాని హృదయంపై నేరుగా పనిచేయుట ద్వారా, (2) వాక్య పఠనము లేక ప్రసంగంతో ఏకీభవించడంతో, లేక (3) వాక్యం ద్వారా పరోక్షంగా. ఉద్వేగ సంబంధమైన అనుభవాలలో సత్యాన్ని కనుగొనలేం, కాని బయలుపరచబడిన దేవుని వాక్యములోనే సత్యాన్ని కనుగొనగలం.

## “నీటిమూలముగాను ఆత్మమూలముగాను జన్మించుట” (యోహాను 3:5)

బైబిలు పఠించే ప్రతి ఒక్కరు ప్రభువైన యేసు నీకొదేముతో చెప్పిన ప్రతిపాదనను సంధించవలసియుంటుంది: “–ఒకడు నీటిమూలముగాను **ఆత్మ**మూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను” (యోహాను 3:5). క్రొత్త జన్మను తెచ్చుటకుగాను ఒకని హృదయముమీద పరిశుద్ధాత్మ నేరుగా పని చేస్తాడని ఈ ప్రతిపాదనవలన ప్రభువు ఉపదేశిస్తున్నట్టు ప్రొటెస్టాంట్ ప్రపంచంలో ఎక్కువ భాగం నమ్ముతుంది.

“క్రొత్త జన్మలో” పరిశుద్ధాత్మ ఎలా పని కలిగియుండేది ప్రభువు ప్రత్యేకించి చెప్పలేదు; కాని ఆయన యిందులో పని కలిగియుంటాడని మాత్రమే తెలిపారు. ఆత్మ క్రొత్త జన్మను ఎలా తెస్తుంటాడో గ్రహించడానికి గాను క్రొత్త నిబంధనలోని యితర ఉపదేశాలను చదువవలసియుంటుంది.

యోహాను 3:5లోని “ఆత్మ” అంటే, పరిశుద్ధాత్మయని, అనేక మతసంబంధమైన గుంపులు ఉపదేశిస్తూ, “నీరు” అనేదాన్ని అనేక విధములైన తప్పు త్రోవలలో వ్యాఖ్యానిస్తారు.

“నీరు” వాక్యముగా చూడబడింది. యోహాను 3:5లోని “నీరు” అనేది “వాక్యమని” కొందరు నమ్ముతారు. నీరు అనేదానిలో బాప్తిస్మం సూచింపబడినట్టు కొందరు వ్యాఖ్యానకర్తలు చూడ మరతురు. దానికి భిన్నంగా దేవుని వాక్యపు శుద్ధీకరించు ప్రభావాన్ని గూర్చి ప్రభువు పలికినట్టు వారు ఊహిస్తారు [ఎఫెసీ. 5:26పై వారి ఆలోచనను ఆధారం

చేసికొని యిలా చేస్తారు].[1] ఉదాహరణకు, ఒక రచయిత యిలా అన్నాడు: "నీకొదేముతో నీటిని ఆయన ప్రస్తావించినప్పుడు, దేవుని వాక్యమనే భావాన్ని ఆయన ఉద్దేశించాడు. శుద్ధి చేయగల వాక్యపు శక్తికి ఈ పోలిక చూపబడింది (కీర్తన. 119:9; యోహాను 15:3; ఎఫెసీ. 5:26)."[2]

"నీరు" అనే పదాన్ని ప్రభువు అలంకారంగా ఉపయోగించియున్నట్టయితే, "ఆత్మ"ను కూడ ఆయన అలంకారంగా ఉపయోగించలేదని మనకు ఎలా తెలుసు? ఈ ప్రతిపాదనలో "నీరు" అనే పదం మాత్రమే అలంకారంగా ఉపయోగించి తక్కిన పదాలన్నీ అక్షరార్థంగా ప్రభువు ఎందుకు ఉపయోగించియుంటారు? "ఆత్మ," "ప్రవేశించు," "దేవుని రాజ్యము" అనే యితర పదాలు – అక్షరార్థమైయున్నట్టయితే, "నీరు" అంటే నీరు అని ఎందుకు భావించబడదు?

తరచుగా కోట్ చేసే ఎఫెసీ. 5:26 వాక్యము – (ఉదకము) నీరు అని చెప్పలేదు, కాని "వాక్యముతో ఉదకస్నానము చేత దానిని పవిత్రపరచి" అని చెప్పింది "తో" అని తర్జుమాచేయబడిన గ్రీకు విశేషణం en (మూలపదం "లో" అని భావం), దాదాపుగా, ఈ వచనాన్ని ఎలా అర్థం చేసికోవాలంటే, వాక్యమును వెంబడించిన నీరు సంఘమునకు శుద్ధీకరణ తెస్తుంది. వాక్యమే శుద్ధీకరించదు పైగా వాక్యము హృదయములోనికి ప్రవేశము చేయకుండ నీరు కూడ శుద్ధీకరించలేదు, వాక్యముతో పాటు (అపొ. 11:14; యాకోబు 1:21) నీళ్లు మాత్రమే (మార్కు 16:16; అపొ. 22:16), శుద్ధీకరించు క్రీస్తు రక్తమునొద్దకు మనలను తేగలదు, దీనివలన రక్షణ, క్రొత్త జన్మ వస్తుంది.

"నీరు"ను ఆత్మగా చూచుట. నీరు ఆత్మను సూచిస్తుందని యితరులు వాదించారు. Kai అనే పదానికి తగిన అర్థం యివ్వనక్కరలేదని వారి నమ్మకం. "నీటిమూలముగాను, ఆత్మతోనైనను జన్మించకపోతే" అనే భావాన్ని వారు చెప్పుతారు. సందర్భం రెండవ రకమైన భావాన్ని సూచింపకుంటే, ప్రాథమిక అర్థాన్నే ఎల్లప్పుడు ఉపయోగించవలసి యుంటుంది. "మరియు" అనేదానికి బదులు "ఆయనను" అనేదాన్ని ఉపయోగించ వచ్చునని సందర్భంలో ఏదీ సూచించలేదు. "నీరును" "ఆత్మ" అని అర్థం చెప్పడంలో, నీరు బాప్తిస్మాన్ని సూచిస్తుందన్న తీర్మానాన్ని తప్పించుకొనడానికి పడిన ప్రయాసయే.

యోహాను 7:38, 39లపై మరొక మార్గంలో తర్కించారు: "నాయందు విశ్వాసముంచువాడెవడో లేఖనము చెప్పినట్టు వాని కడుపులోనుండి జీవజలనదులు పారునని బిగ్గరగా చెప్పెను. తనయందు విశ్వాసముంచువారు పొందబోవు ఆత్మను గూర్చి ఆయన ఈ మాట చెప్పెను ..." ఈ సందర్భంలో, "నీరు" అనేదాన్ని ప్రభువు అలంకార రూపంగా ఉపయోగించినట్టు తేటగా ఉంది. ఏదియెలాగున్నా, "నీరు" అనేదాన్ని ఆయన యిక్కడ అలంకార రూపంగా ఉపయోగించారన్న వాస్తవం, యోహాను 3:5లో అలంకార రూపంగా ఉపయోగించినట్టు రుజువు చేయదు. యోహాను 7లో యేసు క్రొత్త జన్మను గూర్చి మాట్లాడలేదు కాని దేవునియందు విశ్వసించి విధేయులైనవారు పొందబోయే పరిశుద్ధాత్మ వరమును గూర్చి ఆయన అక్కడ సూచించారు (అపొ. 5:32).

"నీరు"ను భౌతిక జన్మగా భావించుట. ప్రభువైన యేసు భౌతిక జన్మను సూచించారని తలంచేవారు, జన్మతో జతకూడిన ఉమ్మనీరుతో సంబంధమున్నట్టు తలంచుతారు.

యోహాను 3:6పై వారు తమ వాదనను నిర్మిస్తారు: “శరీరమూలముగా జన్మించినది శరీరమును **ఆత్మ**మూలముగా జన్మించినది ఆత్మయునైయున్నది.” Robert Harvey Strachan యిలా అన్నాడు: “నీరు భౌతిక జన్మ అనే వాస్తవానికి కూడ గురుతై యుండవచ్చు. తరువాత యూదుల తత్వంలో, ‘నీరు’ గర్భము యొక్క నిర్మాణ వస్తువుగా భావించబడింది (2 Esdras vii. 8).”[3]

ఇందులోని సమస్య ఏమంటే, ప్రభువు రెండు రకాలైన జన్మలను గూర్చి యిక్కడ మాట్లాడలేదు. ఆయన ఒకే ఒక జన్మను గూర్చి మాట్లాడుతున్నారు. ఆ జన్మలో నీరును, ఆత్మయు చేరికయైయున్నారు. ఈ వచనంమీద Frederick Dale Bruner యిలా వ్యాఖ్యానించాడు:

> అతడు రెండు సంఘటనలను వర్ణించియుండినట్టయితే, “ఆత్మ” ముందు యోహాను రెండవ“of” (Gk.: *ex*) పెట్టియుండడు. ఒక ex అనేది ఒకే సంఘటనను వర్ణిస్తుంది. ఏకత్వమనేది aorist subjective passive *gennethe*చే సంపూర్ణంగా స్థిరపరచబడింది. అంటే, నీటి మూలంగాను ఆత్మమూలంగాను ఒక్కసారే జన్మించుట అని అర్థం.[4]

Homer Kent Jrను యింకా యితర పండితులును యిలా ఏకీభవిస్తున్నారు “articles” లేకుండ రెండు నామవాచకాలు *kai* చే జత చేయబడ్డాయి. అవి పూర్తిగా వేరైనవి కాక ఒకే preposition యొక్క objectsగా చెప్పబడ్డాయి.”[5]

నీటితో ఒక జన్మగాను ఆత్మతో మరొక జన్మగాను ప్రభువైన యేసు మాటలాడలేదు. “నీరు ఆత్మ యొక్క” ఒకే జన్మగా ఆయన మాట్లాడారు.

*“నీరును” గుర్తుగా చూచే భావన.* “నీటి” బాప్తిస్మము గురుతుగా మాత్రమే ప్రభువు ఉద్దేశించినట్టు యితరులు నమ్ముతారు. పరలోక రాజ్యములో ప్రవేశించడానికి గాని రక్షణకుగాని అవసరతగా గుప్తం చేసినట్టు నీకొదేముతో ఆయన చెప్పినట్టు వారు తలంచరు. William Hendriksen యిలా రాశాడు: “గనుక, విదితమైన భావమేమంటే; నీటిలో బాప్తిస్మము పొందుటయే చాలదు. ముద్రయైయున్నట్టు, నిజముగా, ఈ గురుతు విలువైనదే అయితే ఆ గురుతు సూచింపబడిన వాటివెంట రావాలి: శుద్ధీకరించే పరిశుద్ధాత్మ పని.”[6]

ఈ తీర్మానములో ఉన్న తంటా ఏమంటే, ఆత్మ మూలంగానే జన్మించాలని ప్రభువైన యేసు అనక, దేవుని రాజ్యములో ప్రవేశించుటకు “నీటి మూలముగాను ఆత్మమూలము గాను” జన్మించాలని అన్నారు. నీరు గురుతుగాను, ముద్రగాను ఉద్దేశింపబడిందో కాదో అనేదానితో నిమిత్తము లేకుండ, దేవుని రాజ్యములో ప్రవేశించడానికి నీటితో చేరిన జన్మ అవసరమని ప్రభువైన యేసు తెలిపారు. అందువలన, “నీటిమూలముగాను ఆత్మ మూలముగాను” జన్మించని ఎవరైనా దేవుని రాజ్యములో ప్రవేశింపలేదు.[7]

## క్రొత్త జన్మ (1 పేతురు 1:23)

బాప్తిస్మములోని “నీటి”ని ఉపయోగించుటవలన క్రొత్త జన్మ తేబడినట్టయితే, జన్మలో

ఆత్మ ఎలా జోక్యం కలిగియుంది? భౌతిక జన్మ, తల్లి యొక్క దేహములోనుండి భౌతిక ప్రాణి వెలుపలికి రావడానికి సంబంధించింది. ఆ ప్రాణము తండ్రి బీజమువలన సాధ్యం చేయబడింది.

ఆత్మ సంబంధమైన జీవితం విషయంలో కూడ అదే నిజమైయుంటుంది. "మీరు క్షయబీజమునుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవుని వాక్య మూలముగా అక్షయ బీజమునుండి పుట్టింపబడినవారు" (1 పేతురు 1:23). దేవుని వాక్యము అను బీజము నూతన జన్మలో మూలమైయుంటుంది. ప్రభువు యిలా అన్నారు: "ఆత్మయే జీవింప చేయుచున్నది; శరీరము కేవలము నిష్ప్రయోజనము. నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమునైయున్నవి" (యోహాను 6:63). వాక్యము ద్వారా ఆత్మ జీవమునిస్తుంది, అది క్రొత్త జన్మను కలిగిస్తుంది. బీజములో ప్రాణమున్నట్టే, వాక్యములో జీవముంది వాక్యాన్ని బయలు పరచిన ఏజెన్స్ ఆత్మయే. నూతన జీవం రావడానికి నీరు ఎలా అవసరమో, ఒకడు నూతన ఆత్మసంబంధమైన జీవితానికి వచ్చుటలో అలాగే నీరును కోరుతున్నాడు.

రాజ్యపు బీజము ద్వారా రాజ్యములో ఆత్మ సంబంధమైన మొక్కలుగా మనము జీవము కలిగినవారమైయుంటాం (మత్తయి 13:19-23). ఆత్మ సంబంధమైన జీవాన్ని మనం పొందే బీజము దేవుని వాక్యము (లూకా 8:11). ఆత్మ లేకుండ వాక్యము లేదు; వాక్యం లేకుండ నూతన జీవమో లేక జన్మయో లేదు. మరియు జీవము లేక జన్మ లేకుండ ఎవడును దేవుని రాజ్య సభ్యుడు లేక పౌరుడైయుండవల్లపడదు.

పరిశుద్ధాత్మ నేరుగా పనిచేయడంవలన నూతన జన్మ వచ్చిందని చూపించడానికి క్రొత్త నిబంధనలో ఒక్క ఉదాహరణయైనా లేదు. వాక్యమను బీజమునకు ఆత్మ మూలమైయుండగా, ఆ వాక్యము జీవాన్ని కలిగిస్తుంది.

యెరూషలేములో (అపొ. 2:5) పెంతెకొస్తు దినాన, తొలిసారిగా యేసుక్రీస్తు నామమున పాపక్షమాపణ ప్రకటింపబడింది (లూకా 24:47). ఆత్మ అపొస్తలులమీదికి దిగివచ్చిన తరువాత (అపొ. 2:4), జనసమూహము అక్కడికి వచ్చి గుమికూడింది (అపొ. 2:6). "మాటలు" వినేలా పేతురు వారిని హెచ్చరించాడు (అపొ. 2:14, 22). వారు "వినినప్పుడు" వారి హృదయాలు తాకబడ్డాయి (అపొ. 2:37). "అతని వాక్యమును అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి" (అపొ. 2:41ఎ). ప్రజలు ఎలా క్రొత్తగా జన్మించారో అనే మాదిరిని వ్యాఖ్యానాన్ని మనమిక్కడ చూస్తాం. ఆత్మతో నింపబడినవాడై (అపొ. 2:4), ప్రభువైన యేసు వాగ్దానం చేసినట్టే, పేతురు ఆత్మచే సత్యములోనికి నడిపింపబడ్డాడు (యోహాను 14:16, 17; 16:13).

యేసు మెస్సీయ్యా అని విశ్వాసముంచునట్లుగా పేతురు మాటలు యూదులను కదిలించాయి (అపొ. 2:37; యోహాను 17:20; అపొ. 17:11, 12; రోమా 10:17), బాప్తిస్మం పొందేలా వారికి మనస్సు కలిగించాయి (అపొ. 2:36-38, 41). ఈ విధంగా వారు నీటి మూలముగాను ఆత్మ మూలముగాను జన్మించారు. "కుమారులైనవారికి" అనుగ్రహింపబడే (గలతీ. 4:6) "పరిశుద్ధాత్మ అను వరమును వారు పొందారు" (అపొ. 2:38).

పౌలు కొలస్సయులకు చెప్పిన విషయంనుండి యిదే సత్యాన్ని మనం క్రోడీకరించ వచ్చు. బాప్తిస్మానికి ముందు ఒకడు మృతుడైయున్నాడు. ఏదియెలాగున్నా, మృతులలో నుండి యేసును లేపిన దేవుని పనియందు విశ్వసించడంవలన బాప్తిస్మమందు ప్రభువైన యేసుతో కూడ పాతిపెట్టబడిన వ్యక్తి ఆయనతో కూడ బ్రతికింపబడతాడు. యేసును మృతులలోనుండి లేపిన శక్తియే పాపములో చచ్చిన తనను క్రీస్తునందు నూతన జీవానికి తెచ్చి తన జీవితాన్ని సహా మార్చగలుగునని ఆ విశ్వాసి గుర్తిస్తాడు (కొలస్సీ. 2:12, 13).

> క్రీస్తు పునరుత్థానంలో ప్రదర్శింపబడిన దేవుని మహత్తరమైన పనియే విశ్వాసి నమ్మికకు ఈలాగున ఆధారమైయుంటుంది. దీనికి వాదము యిలా సాగుతుంది: వారు క్రీస్తు యొక్క పునరుత్థాన వాస్తవాన్ని అంగీకరించినవారైయుంటారు. ఆ శక్తి మీద ఆనుకొని క్రీస్తుతో ఆత్మ సంబంధమైన పునరుత్థానములో ఐక్యతకలవారైయున్నట్టు ఇది దేవుని శక్తి యొక్క ప్రదర్శన గురుతైయుంటుంది.[8]

అలాటి దేవుని కార్యమందలి విశ్వాసము వాక్యం ద్వారా కలుగుతుంది (రోమా. 10:17).

**ఆత్మ**వలన దయచేయబడిన వాక్యపు శక్తిచేత కలిగించబడిన విశ్వాసం ద్వారా ఈ విధంగా క్రొత్త జన్మ తేబడింది. బాప్తిస్మమనే కార్యములో విశ్వాసము వ్యక్తపరచబడింది. క్రీస్తుతో ఆయన సమాధి పునరుత్థానాలలో బాప్తిస్మం పొందిన వ్యక్తిని అది కలపడం మాత్రమే గాక, దేవుని శక్తియందలి తన విశ్వాసమును కూడ అది తెలియజేస్తుంది. యేసును లేపిన ఆ శక్తి తన జీవితాన్ని కూడ మార్చుతుంది; నిద్రావస్త స్థితిలోనుండి అతనిని నూతన ఆత్మ సంబంధమైన జీవములోనికి అది తెస్తుంది. ఈ విధంగా, నూతన జీవాన్ని తెచ్చుటలో నీరును ఆత్మయు విడదీయలేనివైయుంటాయి.

## నూతన సృష్టి (2 కొరింథీ. 5:17)

క్రీస్తునందున్న వ్యక్తి నూతన జీవి (సృష్టి)యైయున్నాడు, అతడు తిరిగి జన్మించినవాడై యున్నాడు (2 కొరింథీ. 5:17). ఒకడు సత్యమునకు లోబడినప్పుడు (1 పేతురు 1:22) బాప్తిస్మమునుండి “క్రీస్తులో”నికి వచ్చుట సంప్రాప్తించును (రోమా 6:3; గలతీ. 3:27). ఆయన సత్యాన్ని వినడంనుండి విశ్వాసం కలుగుతుంది, అది మన రక్షణ సువార్తయు (ఎఫెసీ. 1:13ఎ) దేవుని వాక్యమునైయున్నది (యాకోబు 1:18; 1 పేతురు 1:23).

H. Leo Boles యిలా అన్నాడు,

> పాపి యొక్క హృదయం మీద పరిశుద్ధాత్మ నేరుగా పనిచేస్తుంటాడని క్రొత్త నిబంధన బోధించుట లేదు. ... మొదట సత్యాన్ని వినకుండ, క్రీస్తునందు నమ్మికయుంచకుండ, పాపము విషయమై మారుమనస్సు పొందకుండ, బాప్తిస్మం పొందకుండ ఎవడైనా మారినట్టు క్రొత్త నిబంధనలో దాఖలైన సంఘటన ఒక్కటీ లేదు.[9]

పెంతెకొస్తు దినాన పేతురు ద్వారా రక్షణ మాదిరి చూపబడింది. అతడు ప్రసంగించిన మాటలు (అపొ. 2:14, 22, 40) విన్నవారి హృదయాలను తాకాయి (అపొ. 2:37).

వారు సత్యాన్ని స్వీకరించడం బాప్తిస్మము పొందడంలో ప్రతిఫలించింది (అపొ. 2:41).

అపొస్తలుల కార్యాల్లో తరువాత జరిగిన సంఘటనలు ఈ నమూనాను అనుసరించాయి. దేవుని వాక్యము ప్రకటింపబడింది.[10] జనులు విని వాక్యాన్ని అంగీకరించారు (విశ్వసించారు) (అపొ. 2:41; 4:4; 8:12, 14; 11:1; 17:11, 12). వాక్యమును అంగీకరించినవారు బాప్తిస్మం పొందారు (అపొ. 2:41; 8:12, 35-39; 16:14, 15, 33; 18:8; 19:5).

ప్రజలు స్పందించిన విధానం ఎఫెసీ. 1:13లో పౌలుచే యిలా సంగ్రహించేయ బడింది: "మీరును సత్యవాక్యమును, అనగా మీ రక్షణ సువార్తను విని, క్రీస్తునందు విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన **ఆత్మ**చేత ముద్రింపబడితిరి" సువార్తను విని విశ్వసించడంతో పరిశుద్ధాత్మచే ముద్రింపబడడం వెంటవచ్చింది గమనించు. **ఆత్మ** విశ్వాసాన్ని జనుల హృదయంలో ఉంచలేదు కాని, వారు సువార్తను వినినందున విశ్వసించారు (యోహాను 17:20; అపొ. 17:11; రోమా 10:17లను కూడ చూడు). దాన్ని వారు దేవుని వాక్యంగా గుర్తించి అలా చేశారు (1 థెస్స. 2:13). ఈ దేవుని వాక్యము వారి జీవితాల్లో సజీవమై బలముగలదై యుంది (హెబ్రీ. 4:12). వాక్యమును అంగీకరించి బాప్తిస్మము పొందిన తరువాత విశ్వాసులు ఆత్మచేత ముద్రింపబడిన వారయ్యారు (అపొ. 2:38; ఎఫెసీ. 1:13).

నూతనపరచుట, మనలను మరల జన్మింపజేయుటవలన మనలను రక్షించడానికి పరిశుద్ధాత్మ పనిచేసినట్టు మనం చూస్తాం. తీతు 3:5 యిలా అంటుంది, "మనము నీతిని అనుసరించి చేసిన క్రియలమూలముగా కాక, తన కనికరము చొప్పుననే పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగ జేయుట ద్వారాను మనలను రక్షించెను." ఆత్మ సత్యాన్ని అందించాడు (యోహాను 16:13) - దేవుని బలీయమైన వాక్యము (యోహాను 17:17; హెబ్రీ. 4:12), రక్షించుటకు అది దేవుని శక్తియైయుంది (రోమా 1:16). ఆత్మయొక్క సందేశానికి లోబడినవారు. తిరిగి జన్మించారు (యోహాను 3:5), బాప్తిస్మమందు జరిగే కడగబడడం ద్వారా నూతనపరచబడడం, తిరిగి బ్రతికింపబడడం జరుగుతుంది (అపొ. 22:16).

తీతు 3:4-8ని గూర్చి Frederick Dale Bruner సరిగ్గా చెప్పాడు:

> రక్షించు సంఘటన యావత్తు - ఆరంభమునుండి ముగియువరకు - ఒక ఘనమైన కార్యముగా చూడబడింది. రక్షకుడుగా దేవుని కనికరము ప్రత్యక్షమగుటను బట్టియు, ఒక కొనయందు పునర్జన్మ సంబంధమైన బాప్తిస్మపు స్నానమును, పరిశుద్ధాత్మ నూతన స్వభావము వర్తింపచేయుటనుబట్టియు రక్షణ కలుగుతుంది.[11]

గనుక, నూతన జన్మయందు పరిశుద్ధాత్మ యొక్క పని ఆత్మ బయలుపరచిన వాక్యానికి పాపి బాప్తిస్మం పొందుటవలన లోబడినప్పుడు సంపూర్తియగుతుంది (అపొ. 2:41).

## ముగింపు

దేవుని వాక్యమను జీవమిచ్చు బీజమును యిచ్చుట మన మార్పులో అవసరమైయున్న పరిశుద్ధాత్మ పనియైయుంది. పాపి హృదయంపై ఆత్మ పనిచేయడానికి గాని, దేవుని వాక్యానికి వేరుగా పాపి మార్పునొందడానికిగాని బైబిలు ఏ ఉదాహరణయునివ్వలేదు. దేవుని వాక్యమే ఆత్మయొక్క ఏజెంటైయుంటుంది. దానిచేత పాపి హృదయము తాకబడి దేవునివైపు త్రిప్పబడుతుంది. ప్రతి ఒక్కరు తమ తమ భాగాన్ని జరిగించుచుండగా – రక్షణ దేవుని, క్రీస్తు, పరిశుద్ధాత్మల ద్వారా వస్తుంది. దేవునితో తెగిపోయిన సంబంధాన్ని సరిచేసికొనుటకు బుద్ధి పుట్టించు వాక్యము ద్వారా మనకు విశ్వాసము కలిగినప్పుడు మనము రక్షణ పొందుతాం. మనలను లేపు దేవుని శక్తియందును, క్రీస్తు రక్తమునందలి విశ్వాసము మీదను ఆధారపడి పాపపు జీవితాన్ని విడిచి, బాప్తిస్మమందు నూతన జీవానికి చేరుకుంటాము. యేసును మృతులలోనుండి లేపుటకు ఆయన ప్రదర్శించిన శక్తిని బట్టి మనము నూతన జీవముపొంది నడుచుకోగలుగుతాము.

---

సూచనలు

[1]A. J. Macleod, *The New Bible Commentary*, ed. F. Davidson (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1954), 871. [2]Donald Grey Barnhouse, *The Love Life* (Ventura, Calif.: Regal Books, 1980), 36. [3]Robert Harvey Strachan, *The Fourth Gospel* (Edinburgh: Trumbell and Spears, 1917), 94. Second Esdras is an apocryphal (uninspired) book written around A.D. 100. [4]Frederick Dale Bruner, *A Theology of the Holy Spirit* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1970), 257-58. [5]Homer A. Kent Jr., *Light in the Darkness* (Grand Rapids, Mich.: Baker Book House, 1982), 59. [6]William Hendriksen, *Exposition of the Gospel According to John*, New Testament Commentary (Grand Rapids, Mich.: Baker Book House, 1972), 134. [7]దేవుని రాజ్యము పరలోక రాజ్యము అనేవి రెండు రాజ్యాలు కావు ఒకే రాజ్యము (మత్తయి 4:17; మార్కు 1:14, 15). "సమీపించినది" అని యోహాను (మత్తయి 3:2), ప్రభువును (మార్కు 1:15), అపొస్తలులును (మత్తయి 10:5, 7), డెబ్బదిమందియు (లూకా 10:9, 11) ప్రకటించిన రాజ్యమిదే. ఇది క్రీస్తు రాజ్యము – లోకములోనుండి క్రైస్తవులు యిందులోనికి మార్చబడ్డారు (కొలస్సీ. 1:13). క్రీస్తు పరిపాలన పరలోక మందును భూమిమీదను వ్యాపించియుంది (మత్తయి 28:18; ఎఫెసీ. 1:19–23), భూమిమీదనున్న ఆయన పరిపాలన భాగము సంఘమైయుంది (మత్తయి 16:18, 19). క్రీస్తు తన రాజ్యాన్ని గూర్చి నిలుపక బోధించారు (మత్తయి 5:3, 10, 19; 6:10, 33; 7:21; 13:19, 24, 31, 44, 45, 47). "మంచి విత్తనమునకు" రాజ్యపు ఉనికి రుణపడియుంది (మత్తయి 13:37), విత్తనము దేవుని వాక్యము (లూకా 8:11). దీన్ని ప్రభువు ఈ లోకమందు నాటారు, పరిశుద్ధాత్మద్వారా ప్రేరేపింపబడిన లేఖికులకు దానిని ప్రసాదించాడు. [8]Herbert M. Carson, *The Epistles of Paul to the Colossians and Philemon*, The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979), 67-68. [9]H. Leo Boles, *The Holy Spirit* (Nashville: Gospel Advocate Co., 1971), 199. [10]అపొ. 4:31; 5:20; 8:4, 25; 11:14, 19; 13:5, 26, 46, 49; 14:25; 15:35; 16:32; 17:13; 18:11 చూడు.

[11]Bruner, 259.